క్లుప్తంగా

తుజాల్‌పూర్‌లో పింఛన్ల పంపిణీ



బీబీపేట : మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో ఆసరా, వికలాంగులు, వితంతు పింఛన్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఎంపీడీవో పూర్ణచంద్రోదయకుమార్ పింఛన్లను పరిశీలించారు. వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పింఛన్ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యదర్శులు ఇంతియాజుద్దీన్, మమత పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



సాక్షి ఎఫెక్ట్..

పిట్లం(జుక్కల్) : మండలంలోని గ్రోమోర్, ఐదు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి, బిచ్కుంద ఏడీఏ ప్రసన్న లక్ష్మి, మండల వ్యవసాయ అధికారి కిషన్ తనిఖీ చేశారు. దుకాణాల్లో స్టాక్‌ను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ధర్మారం గ్రామానికి చెందిన రామరావ్ అనే రైతు పిట్లంలోని ఎరువుల దుకాణంలో విత్తనాలు కొనుగోలు చేయగా కొన్నిరోజులకు వాటికి ఫంగస్ వచ్చింది. 'సాక్షి'లో శుక్రవారం 'దర్జాగా నకిలీ విత్తనాల అమ్మకాలు' శీర్షికన కథనం ప్రచురితం కాగా అధికారులు స్పందించి తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దోమకొండలో..



దోమకొండ : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి పవన్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆయన తనిఖీచేశారు. రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై చర్యలు తీసుకుని లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. ఏఈవో కిష్టారెడ్డి, దుకాణాల నిర్వాహకులు ఉన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



పిట్లం(జుక్కల్) : పిట్లం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్ శాఖ వారు కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు భాస్కర్ రెడ్డి 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కిషన్, లక్ష్మీనారాయణ, వైద్యులు శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను ప్రతిఒక్కరూ గౌరవించాలి



బీబీపేట : బీబీపేట మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర డైరెక్టర్ సలీం హాజరయ్యారు. అడ్వకేట్ షబానా మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాల చట్టాలపై క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు నాంపల్లి కార్యదర్శి పండ్ల హనుమంతు, ప్రిన్సిపల్ మంగ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతతో చేయాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : పాఠశాల పనులకు నాణ్యమైన వస్తువులు ఉపయోగించాలని ఎంపీడీవో సూర్యకాంత్ తెలియజేశారు. శుక్రవారం మండలంలోని బేగంపూర్ తండా ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పనులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందల్, హెచ్‌ఎం అరుణ జ్యోతి తదితరులు ఉన్నారు.



రామారెడ్డిలో యోగాసనాలు వేస్తున్న ప్రజలు



బీబీపేటలో..



జంగంపల్లిలో..



భిక్కనూరులో..



తాడ్వాయిలో..

ఘనంగా యోగా దినోత్సవం

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులు యోగాసనాలు వేశారు. యోగా గురువులు విద్యార్థులతో ఆసనాలు వేయించారు. కార్యాలయాల్లో అధికారులు సైతం యోగా చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



బాన్సువాడలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



బాన్సువాడలోని సరస్వతి శిశు మందిర్‌లో యోగా చేస్తున్న విద్యార్థులు



మద్నూర్‌లో..



అంకోల్‌లో..



దోమకొండలో..



పిట్లంలో..



రాజంపేటలో..



మాచారెడ్డిలో..



లింగంపేటలో..



బిచ్కుందలో..



ఎల్లారెడ్డిలో..



నిజాంసాగర్‌లో..

నీట్ పరీక్షను రద్దు చేయాలి

కామారెడ్డి టౌన్ : నీట్ పరీక్షను రద్దు చేయాలని, ఎన్‌టీఏపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ముందు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్‌టీఏ అధికారులు కలిసి పేపర్ లీకేజ్ చేశారని ఆరోపించారు. ప్రధాని తక్షణమే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు ఐరెని సందీప్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్ కుమార్, బీవీఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేష్, నాయకులు మణికంఠ, భరత్, సాయి తదితరులున్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ : నీట్ ప్రశ్నపత్రం లీకేజీ విషయంలో కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని బీసీ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షులు విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం బాన్సువాడలో మాట్లాడారు. బీసీ విద్యార్థి సంఘం నాయకులు ంఘవ, నరేష్, సాయి, రాహుల్, సాయితేజ ఉన్నారు.



జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): నీట్‌ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ కారకులను కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీచౌక్‌లో నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్‌గౌడ్ తదితరులున్నారు.

ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు



భిక్కనూరు : ఆయిల్‌పామ్ పంటలను సాగు చేయడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని విశ్వతేజ్ ఆయిల్‌పామ్ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్ అశోక్ అన్నారు. శుక్రవారం ఆయన భిక్కనూరు మండలం లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో రైతులకు ఆయిల్ పామ్ పంటల సాగుతో పాటు అందులో అంతరపంటల సాగు గురించి అవగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ పంటల సాగులో అంతర పంటలుగా అరటి, బొప్పాయి, మొక్కజొన్న, ఉల్లి, వెల్లులి, పచ్చిమిరప, పసుపు, కంది పంటలను సాగుచేయవచ్చని ఆరో ఏడాదిలో కోకో పంట సాగుతో రైతులకు ఆర్థికంగా మేలు కలుగుతుందన్నారు. అంతరపంటల సాగుకు ఎకరాకు ప్రభుత్వం రూ.2,100 ఎరువులకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. విశ్వతేజ్ ఆయిల్ పామ్ ప్రాజెక్ట్ ప్రతినిధులు సత్యనారాయణ, పవన్‌కుమార్, సుభాన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

కుక్కల దాడులను అరికట్టాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో తరచుగా కుక్కలు దాడులు చేసి గాయపరుస్తున్నాయని, వెంటనే అధికారులు స్పందించి కుక్కల దాడులను అరికట్టి కుక్కల బెడద లేకుండా చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. తాడ్వాయి మండల మండల కేంద్రంతో పాటు ఎర్రాపహాడ్, దేమికలాన్, కృష్ణాజీవాడి, కరడ్‌పల్లి, నందివాడ, చిట్యాల, సంతాయి పేట్, సోమారం తదితర గ్రామాల్లో పిచ్చికుక్కలు, సాధారణ కుక్కలు దాడులు చేసి ప్రజలను గాయ పర్చడంతో హాస్పిటల్ పాలవుతున్నామన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న చికెన్ సెంటర్ యజమానులు, నిర్వాహకులు కోళ్ల వ్యర్థాలను రోడ్లు, గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ పారేస్తున్నారు. గతవారం రోజుల క్రితం సోమారం తండాలో శైలు అనే చిన్నారిపై ఊరకుక్క దాడిచేసి నుదుటిపై గాయపర్చడంతో ఆ బాలికను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. తరచుగా మండలంలోని కరడ్‌పల్లి శివారులో పశువుల పాకలో ఉంచిన మర్రి అఖిల్, పూరింటిరాజయ్య, అప్పరావులతో పాటు మరికొంత మందిరైతులకు సంబంధించినమేకలు, గొర్రెల పిల్లలు, లేగ దూడలపై దాడి చేసి చంపేశాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఊరకుక్కలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



నిజాంసాగర్(జుక్కల్) : పరిసరాల పరిశుభ్రతతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. శుక్రవారం జుక్కల్ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ వానలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి పైప్‌లైన్లలో లీకేజీలు లేకుండా చూడాలన్నారు. మురికి కాలువలు, నీటి గుంతల్లో నీరు నిలిచి, ఈగలు దోమలు వ్యాప్తి చెందకుండా జీపీ సిబ్బంది చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అన్ని మండలాల వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పోచారం అభిమానుల సంబురాలు



బాన్సువాడ : బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీర్కూర్‌లో ఆయన అభిమానులు సంబురాలు జరుపుకున్నారు. గాంధీ చౌక్‌లో టపాసులు పేల్చి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సందీప్, యువజన విభాగం అధ్యక్షులు శశికాంత్‌లు మాట్లాడుతూ పోచారం వెంటే మేమంతా అని అన్నారు. ఎంపీపీ రఘు, నాయకులు ఆరీఫ్. లాయక్, అవారి ప్రవీణ్, కొరిమె రఘు, శంకర్‌సింగ్, మన్నన్, సాయికుమార్, నరేందర్‌గౌడ్, రమేష్ సింగ్ ఉన్నారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే పోచారం కాంగ్రెస్‌లో చేరారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెర్క శ్రీనివాస్ అన్నారు. ఆయనతోనే తామంతా ఉంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఆధ్యాత్మికం

లోంకపెరుమాండ్లు ఆలయంలో పూజలు



భిక్కనూరు : మండల కేంద్రంలోని సిద్దరామేశ్వరాలయం సమీపంలోని అటవీ ప్రాంతంలో శ్రీ లోంకపెరుమాండ్లు ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హన్‌మాన్ గురువు కుర్రి లింబాద్రి ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములు, భక్తులు పెద్దఎత్తున స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించారు. సింధూర పూజ తమలపాకుల పూజలు పంచామృతాభిషేకాలు శాస్త్రోక్తంగా జరిపారు. అన్నదానం చేశారు.

శ్రీలలిత సహస్రనామ పారాయణం



కామారెడ్డిఅర్బన్ : స్థానిక విద్యానగర్ శ్రీ విశ్వనాథేశ్వర ఆలయంలో శుక్రవారం శివ లింగాభిషేకం, సామూహిక శ్రీలలితా సహస్ర నామ పారాయణం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక మహిళలతో పాటు పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన వారు పాల్గొన్ని పారాయణం చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు శంకర్‌గౌడ్, మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వటసావిత్రి పౌర్ణమి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డిలో మహిళలు శుక్రవారం వట సావిత్రి వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. వటసావిత్రి వ్రతంలో భాగంగా జ్యేష్ఠ మాసంలోని పౌర్ణమిని పురస్కరించుకుని పట్టణంలోని హనుమాన్ ఆలయంలో ఉన్న మర్రి వృక్షానికి ప్రత్యేకంగా పూజలు చేశారు. మహిళల సౌభాగ్యం బాగుండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్‌లో..

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని వట వృక్షాలకు శుక్రవారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వట పౌర్ణమి సందర్భంగా మహిళలు మర్రిచెట్టుకు పూజలు నిర్వహించి సకల సౌభాగ్యాలు కలగాలని వారు వేడుకున్నారు. ప్రతి సంవత్సరం మహిళలు వట వృక్షానికి పూజలు చేయడం మనసులో కోరకలను కోరుకోని ప్రదక్షనలు వేయడం ఆనవాయితీగా వస్తుంది.

రేపు నల్లపోచమ్మ పండగ

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలో ఆదివారం ప్రజలు నల్ల పోచమ్మ పండగను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో మండల కేంద్రంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి గ్రామ దేవతలైన నల్ల పోచమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని భక్తులు తెలిపారు. పంచాయతీ సిబ్బంది ఆలయ పరిసరాలను శుభ్రం చేయాలని గ్రామస్తులు కోరారు.

వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు



కామారెడ్డి టౌన్ : వర్షాలు కురవాలని, పంటలు సంవృద్ధిగా పండాలని కోరుతూ మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో కుర్మ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ, నల్ల పోచమ్మ తదితర గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి, ఒడి బియ్యం సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కుర్మ సంఘం ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలోని ఆయా పాఠశాలల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు యోగా సమితి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఉపాధ్యాయులు శివాకాంత్, సంగమేశ్వర్, బాల్‌రాజ్‌లను రెడ్ క్రాస్ సొసైటీ కన్వీనర్ కోలావార్ శివకుమార్ శాలువ, మెమోంటోతో సత్కరించారు.

బీసీజీపై ఆశవర్కర్లకు అవగాహన

రాజంపేట : యువతకు అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ ట్రైనింగ్ డాక్టర్ రాధిక రాజంపేట టీబీ నుంచి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వ చేపట్టిన ఇట్టి నూతన బీసీజీపై ఆశా కార్యకర్తలు ఏఎన్ఎం లకు శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాజంపేటలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 30లోపల రాజంపేట పీహెచ్‌సీ పరిధిలో గ్రామాలలో ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే చేపట్టి టీబీ కోర్స్ పూర్తయిన వారు, వారితో సన్నిహితంగా ఉన్న వారి వివరాలు పొగాకు సేవిస్తున్న వారితో పాటు వ్యాధిగ్రస్తుల వివరాలు సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రాజంపేట వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి, సూపర్‌వైజర్ మంజూర్, గంగామణి, అండ్ ఏఎన్ఎం, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

జయశంకర్ మార్గం అనుసరణీయం



కామారెడ్డి టౌన్ : తెలంగాణ సిద్ధాంతకర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ నిత్య స్మరణీయుడు అని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం కళాశాలలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. కిష్టయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి. శంకరయ్య, కె.శ్రీనివాస్, యూజీసీ సమన్వయకర్త డాక్టర్ కే. గణేష్, అధ్యాపకులు తదితరులున్నారు.

పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో..

పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైల్వే బ్రిడ్జి వద్ద జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చిలముల చక్రం, ప్రతినిధులు శ్రీనివాస్, బ్రహ్మం, బ్రహ్మచారి, బస్వపురం ప్రభాకర్ తదితరులున్నారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రొ జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం గునిగెరి హన్మాండ్లు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుక్మిణి, విద్యార్థులు ఉన్నారు.

విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలి



బాన్సువాడ రూరల్ : విద్యార్థినులకు మెనూ ప్రకారం ప్రతిరోజు పౌష్టికాహారం అందించాలని బాన్సువాడ ఎంపీపీ నీరజా వెంకట్రాంరెడ్డి సూచించారు. శుక్రవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి బోర్లం రోడ్డులోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ఆహార విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపల్ ధనలక్ష్మిని ఆదేశించారు. నాయకులు వెంకట్రాంరెడ్డి, పర్వంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

రైతుల సంక్షేమం కోసమే 'కిసాన్ సమ్మాన్ నిధి'



భిక్కనూరు : రైతుల సంక్షేమం కోసమే ప్రధాని నరేంద్రమోదీ కిసాన్‌సమ్మాన్ నిధిని ఏర్పాటు చేసి రైతులకు 17వ విడతగా అందించారని బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్ అన్నారు. శుక్రవారం భిక్కనూరు మండల కేంద్రంలో మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నాగార్తి నరేందర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, నేతలు యాదగిరిగౌడ్, అత్తెల్లి తిరుమలేష్ తదితరులున్నారు.